అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
సోమవారం 10, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :28 | పేజీలు :05

# ఇక రణమే..



- ఎల్లుండి అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్
- గవర్నర్ ప్రసంగానికి హాజరు
- రేపు బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ భేటీ !

03



# ప్రణయ్ హంతకుడికి ఉరి



- మిగిలిన నిందితులకు జీవిత ఖైదు
- నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

05



# 24/7 అందుబాటులో..

- మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి
- మత్తు పదార్థాల రవాణాపై ఉక్కుపాదం
- నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్
- కమిషనరేట్‌లో బాధ్యతలు స్వీకరణ
- సీపీకి శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు

03

- కొందరు తహసీల్దార్లకు ఆదాయ వనరుగా మారిన వారసత్వ మార్పిడి..
- విదేశాల్లో ఉంటున్న వారి భూములు, చనిపోయిన తర్వాత వారసుల మధ్య వివాదాలే ఆసరా..

# సక్సేషన్ కలెక్షన్ !




- బాధితులను లక్షల్లో డిమాండ్
- అడిగినంత ఇవ్వకపోతే ముప్పతిప్పలు
- యజమానులకు తెలియకుండానే దొంగపత్రాలు
- కేటుగాళ్లను రంగంలోకి దింపి అక్రమాలు
- వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలంలో రెండేళ్ల క్రితం ఇలాంటి ఘటన..
- 24 ఎకరాలపెచిలుకు భూమిపై కన్నేసిన మండల రెవెన్యూ ఆఫీసర్
- అక్షరదర్బార్ చేతికి తహసీల్దార్ అక్రమాల చిట్టా..
- మరిన్ని వివరాలు రేపటి సంచికతో

సక్సేషన్‌ను అడ్డుపెట్టుకొని రెవెన్యూశాఖలోని కొందరు అధికారులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా కొంతమంది తహసీల్దార్లు విదేశాల్లో ఉంటున్న వారి భూములు, చనిపోయిన తర్వాత వారసుల మధ్య వివాదాలను ఆసరాగా చేసుకుంటూ ఆస్తి మార్పిడి కోసం లక్షల్లో డిమాండ్ చేస్తున్నారు. అడిగినంత ఇవ్వలేని పరిస్థితుల్లో బాధితులను ముప్పతిప్పలు పెడుతున్నారు. మరికొందరైతే కోట్ల రూపాయల భూమిని కొల్లగొట్టేందుకు ఏకంగా దొంగపత్రాలు సృష్టించి కేటుగాళ్లను రంగంలోకి దింపి వారి పేర అక్రమ రిజిస్ట్రేషన్లు చేసేందుకు సిద్ధపడుతున్నారు. వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలంలో రెండేళ్ల కిందట పనిచేసిన ఓ తహసీల్దార్ ఇలాంటి దోపిడీకి తెగబడ్డాడు. వారసత్వ ఆస్తి మార్పిడి విషయంలో భారీ మొత్తం డిమాండ్ చేశారు. రూ. 10 లక్షలకు డీల్ కుదిరినప్పటికీ సార్ ఒప్పుకోకుండా హోల్డ్‌లో పెట్టారు. అంతేగాక.. మరో అడుగు ముందుకేసి వారసులకు తెలియకుండానే వారికి సంబంధించిన సుమారు 24 ఎకరాలపైగా భూమిని ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కబ్జాదారులకు అప్పగించే పన్నాగం పన్నారు. అక్రమార్కులకు భూమి కట్టబెట్టేందుకు సార్ కుదుర్చుకున్న డీల్ ఎంత ? సదరు తహసీల్దార్ అక్రమాల చిట్టాకు సంబంధించిన పూర్తి వివరాలు రేపటి నుంచి..

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

# గ్రూప్-1 ఫలితాలు విడుదల


- 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్,
- 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటన

03

# ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్

నామపత్రాలు సమర్పించిన ఐదుగురు అభ్యర్థులు

03



# సమరోత్సాహం

- ఉద్యమ ఖిల్లాలో రజతోత్సవ సభ
- లక్షలాది మందితో నిర్వహణకు ఏర్పాట్లు

03

ఇవాళ నగరానికి వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు

- గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం
- ఏప్రిల్ 27వ తేదీకి బీఆర్ఎస్‌కు 25 ఏళ్లు



సోమవారం
10.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# ఢిల్లీకి 99 సార్లు పోత.. మీకేంది బాధ?



**బీజేపీ, బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**

**ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారంటూ ధ్వజం**

అక్షరదర్బార్, హైదరబాద్: 39 సార్లు కాదు.. 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని, మీకొచ్చిన బాధేంటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్‌ను ఓడించింది తానే అని.. గుండుసున్నా చేసింది తానే అని రేవంత్ అన్నారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడంలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్ అని ఆరోపించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే అని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతానన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

**కేసీఆర్ కు బలుపు...**

'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది. అసెంబ్లీలో అధికార పక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం'' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు.

# శ్రీచైతన్యపై ఐటీ రైడ్స్

**దేశవ్యాప్తంగా ఏకకాలంలో తనిఖీలు**

**ఇప్పటి వరకు రూ.2.5 కోట్ల నగదు గుర్తింపు**

అక్షరదర్బార్, హైదరాబాద్: దేశంలోని పలు నగరాల్లోని శ్రీచైతన్య కళాశాలలు, కార్పొరేట్ కార్యాలయాల్లో సోదాలు జరుగుతున్నాయి. మాదాపూర్ శ్రీచైతన్య కార్పొరేట్ ఆఫీస్‌లో ఐటీ అధికారులు విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహిస్తున్నారు. బృందాలుగా విడిపోయి ఆదాయపన్నుశాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. పన్నుల చెల్లింపులు, ఆదాయ వ్యయాలపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల రికార్డులు ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఉదయం నుంచి శ్రీచైతన్య విద్యాసంస్థల లావాదేవీలు సైతం అధికారులు పరిశీలిస్తున్నారు. దేశవ్యాప్తంగా 5 నగరాల్లో శ్రీచైతన్య సంస్థల రికార్డులు పరిశీలన జరుగుతోంది. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై, విశాఖలో పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.2.5కోట్ల నగదు గుర్తించినట్లు ఆదాయపన్ను శాఖ వెల్లడించింది. ఆదాయపన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే తనిఖీలు నిర్వహిస్తామని ఐటీ అధికారులు తెలిపారు.






# ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీ

- **ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి**
- **వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సత్య శారద, ప్రావీణ్య**

అక్షరదర్బార్, వరంగల్ : ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ పాట్ల యజమానులు, డెవలపర్లు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 26 ఆగస్టు 2020కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్దీకరించు కొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితీతో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు కృషి..

- **టీఆర్ పీఏస్ మండల నూతన అధ్యక్షుడు సామల మధుసూదన్**



అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని టీఆర్ పీఏస్ మండల నూతన అధ్యక్షుడు సామల మధుసూదన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో టీఆర్ పీఏస్ మండల అధ్యక్షుడిగా సామల మధుసూన్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్ పీఏస్) బలోపేతానికి కృషి చేస్తానని, స్వర్గీయ రామా శ్రీనివాస్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తానని తెలిపారు. కాగా, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సామల మధుసూదన్ కు టీఆర్ పీఏస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ఎన్నికల అధికారి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు బిల్లా యాదగిరి, బాసాని చంద్రప్రకాశ్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తనకు సహకరించిన వావిలాల వేణు, పల్నాటి జలంధర్, గుర్రం అశోక్, దుంపేట్ రమేష్, కందకట్ల ప్రకాష్, దుంపేటి రమేష్, సామల భిక్షపతి, బూర పైడి, బూర ఈశ్వరయ్య, అల్లె రాజీరు, బాసని లక్ష్మీ నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.



# నూతన దంపతులకు తిరుపతి రెడ్డి ఆశీర్వాదం

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్-వెన్నెల నూతన దంపతులను తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి సోమవారం పోలేపల్లి గ్రామంలో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, వాసురెడ్డి, ఎర్రమల శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

- **చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**
- **యథేచ్ఛగా అక్రమ వ్యాపారం**

అక్షర దర్బార్, మల్హర్ : నిబంధనలకు విరుద్ధంగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నప్పటికీ అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మలహర్ మండల కేంద్రమైన తాడిచర్ల ఎర్రగుంట చెరువులో జేసీబీతో మట్టిని ట్రాక్టర్లలో అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ చెరువు తహశీల్దార్ కార్యాలయంకు కుతవేటు దూరంలో ఉన్నప్పటికీ అధికారులు అటు వైపు చూడకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువులో మట్టిని తరలించడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో చెరువుల్లో నీరు చేరి గుంతల లోతు ఏర్పడక మనుషులు ,పశువులు మరణించిన ఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని గ్రామస్తుల కోరుతున్నారు.





# ఇక రణమే..

- ఎల్లుండి అసెంబ్లీ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- గవర్నర్ ప్రసంగానికి హాజరు
- రేపు బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ భేటీ !

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాబోతున్నారు. ఈ విషయాన్ని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి కేసీఆర్ హాజరవుతారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా వస్తారని తెలిపారు కేటీఆర్. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడమే మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ పార్టీలో ఎవరూ సరిపోరన్నారు. రేవంత్ రెడ్డి మాట ఢిల్లీలో వినట్లేదని, ఆయన అనుచరులకు పదవులు ఇప్పించుకోలేకపోతున్నారని చురకలు అంటించారు. ఈ రోజు ఎమ్మెల్సీ అభ్యర్థులను చూస్తే అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. ప్రధాన అనుచరుడు వేం నరేందర్ రెడ్డికి కూడా పదవి ఇప్పించు కోలేకపోయాడని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ సెటైర్లు వేశారు. 39 సార్లు ఢిల్లీకి పోయినా మంత్రివర్గ విస్తరణ కూడా చేయలేకపోతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు.

### రేపు బీఆర్ఎస్ఎల్పీ సమావేశం

ఇక బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్న తరుణంలో మంగళవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ భేటీ కానుంది. అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అంశాలు.. సర్కార్‌పై సంధించాల్సిన ప్రశ్నలు..అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు కేసీఆర్. అయితే.. డైరెక్షన్ మాత్రమే కాదు డైరెక్ట్‌గా సభకు వస్తారంటున్నారు బీఆర్ఎస్ నేతలు. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేసీఆర్ మరోమారు యాక్టివ్ కావడంతో పొలిటికల్ సీన్ మారింది. బీఆర్ఎస్‌కు ప్రస్తుతం సభలో ఉన్న బలం ప్రకారం ఒక సీటు గెలవచ్చు.

# సమరోత్సాహం



- గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం
- ఏప్రిల్ 27వ తేదీకి బీఆర్ఎస్‌కు 25 ఏళ్లు
- ఉద్యమ ఖిల్లాలో రజతోత్సవ సభ
- లక్షలాది మందితో నిర్వహణకు ఏర్పాట్లు
- ముఖ్య నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం
- ఇవాళ నగరానికి వచ్చిన మాజీ మంత్రి హరీష్‌రావు
- సభా స్థలం, ఏర్పాట్లపై నాయకులతో చర్చలు

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పురుడుపోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుత భారత రాష్ట్ర సమితి) ఏర్పడి ఏప్రిల్ 27వ తేదీకి 25 ఏళ్లు అవుతోంది. ఈ సందర్భంగా ఉద్యమ ఖిల్లా వరంగల్ వేదికగా పార్టీ రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించేందుకు ఆపార్టీ సిద్ధమవుతోంది. లక్షలాది మందితో ఈ సభకు ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ముఖ్య నాయకులను ఇప్పటికే ఆదేశించారు. రజతోత్సవ వేడుకలను వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిద్దాం.. వరంగల్ సమీపంలో విశాలమైన అనువైన ప్రదేశాలను పరిశీలించి త్వరలో సభా వేదిక స్థలాన్ని నిర్ణయించండి.." అని ఇటీవల ఫాంహౌస్‌లో ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో మూడు రోజుల కింద జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్థానిక నేతలతో కలిసి సభ కోసం అనువైన స్థలాలను పరిశీలించారు. ఈక్రమంలోనే ఇవాళ మాజీ మంత్రి హరీష్‌రావు హన్మకొండకు వచ్చారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభ కోసం సభాస్థలితోపాటు ఏర్పాట్లపై ముఖ్య నాయకులతో చర్చించారు. ఈసందర్భంగా హరీష్ రావుకు మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, టీ రాజయ్య తదితరులు స్వాగతం పలికారు.

### నయా జోష్

గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం తొణికిసలాడుతున్నది. బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో ఏడాదంతా రజితోత్సవాల ఘనంగా నిర్వహించాలని అధినేత కేసీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ స్ఫూర్తితో శ్రేణులు కదులుతున్నాయి. పార్టీ సంస్థాగత నిర్మాణం, నిరంతరం ప్రజల్లో ఉండటం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడం ప్రధాన కర్తవ్యాలుగా అధినేత దిశా నిర్దేశం చేయడంతో శ్రేణుల్లో నయా జోష్ నెలకొంది. ఈనేపథ్యంలోనే ఏప్రిల్ 27న వరంగల్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను బీఆర్ఎస్ శ్రేణులు అత్యంత ప్రతిష్టత్మకంగా భావిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో సభ సక్సెస్‌పై నేతలంతా దృష్టి సారిస్తున్నారు. దశాబ్దాలపాటు పోరాటాలు నడిపి ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నామని, అనంతరం పదేండ్ల పాటు ఎంతో అప్రమత్తతో పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచామని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. అంతటి గొప్ప ప్రగతిని సాధించిన తెలంగాణ సమాజం ఇవ్వాల కష్టాల్లో ఉందని, ఈ సందర్భంలో నిర్వహించుకుంటున్న రజతోత్సవ వేడుకలు, కేవలం బీఆర్ఎస్ పార్టీకే పరిమితంకాదని యావత్ తెలంగాణ సమాజానికి అందులో భాగస్వామ్యం ఉంటుందంటున్నారు.

## బహిరంగ సభాస్థలి పరిశీలన

### హరీష్ రావు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే చల్లా

అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభా స్థలం పరిశీలనకు హనుమకొండకు విచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వాగతం పలికారు.



## గ్రూప్-1 ఫలితాలు విడుదల

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్–1 పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన ప్రొవిజినల్ మార్కులను టీజీపీఎస్సీ విడుదల చేసింది. టీజీపీఎస్సీ కమిషన్ అధికారిక వెబ్సైట్లో అభ్యర్థులు తమ లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చు. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు పూర్తి అయ్యాయి. 563 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గ్రూప్స్ ఫలితాల వెల్లడికి రూపొందించిన షెడ్యూల్‌ను ఈ నెల 7న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మార్చి 10 నుంచి 18 మధ్య గ్రూప్–1,2,3 ఫలితాలను వెల్లడించనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. ఇందులో భాగంగా ఇవాళ గ్రూప్–1 ఫలితాలు వెల్లడించింది. ఈనెల 11న గ్రూప్–2 జనరల్ ర్యాంకింగ్ జాబితా, 14న గ్రూప్–3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేయనుంది.

## 24 x 7 అందుబాటులో..

- మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి
- మత్తు పదార్థాల రవాణాపై ఉక్కుపాదం
- నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్
- కమిషనరేట్‌లో బాధ్యతలు స్వీకరణ
- సీపీకి శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు

అక్షరదర్బార్, హన్మకొండ: 24x7 అందుబాటులో వుంటూ నిరంతరం ప్రజలకు సేవలదిస్తానని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం చేరుకున్న నూతన సీపీకి డీసీపీలు, అదనపు డీసీపీలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించారు. సీపీ అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సన్‌ప్రీత్ మాట్లాడుతూ.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కోసం పని చేస్తామని అన్నారు. ప్రధానంగా నేరాల నియంత్రణతోపాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై కృషి చేస్తామన్నారు. మత్తు పదార్థాల కట్టడితోపాటు మత్తు పదార్థాల వినియోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెడుతామని అన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీపీలు షేక్ సలీమా, రాజ మహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏఎస్పీ చైతన్య, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు

- నామపత్రాలు సమర్పించిన ఐదుగురు అభ్యర్థులు
- కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి ఒకరు, సీపీఐ నుంచి మరొకరు..
- సీఎం, డిప్యూటీ సీఎం హాజరు..

అక్షరదర్బార్, హైదరాబాద్: ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆపార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ నామపత్రాలు దాఖలు చేశారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు నాలుగు, బీఆర్ఎస్ కు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈనేపథ్యంలోనే ఎమ్మెల్సీ సీటును కామ్రేడ్లకు కేటాయించింది. కాగా, కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్‌కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.



సోమవారం
10.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

## అర్హులైన ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు

- దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



అక్షర దర్బార్, దుగ్గొండి/నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదోడి సొంతింటి కల సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం దుగ్గొండి, నల్లబెల్లి మండ లాల్లోని రేకంపల్లి, రామతీర్థం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన పడొద్దని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి రూ.ఆరు లక్షలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు రూ.200 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిలకు కృతజ్ఞ తగా పరకాల పట్టణంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమ న్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ , మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి , పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలి

**పరకాల అభివృద్ధి కమిటీ కన్వీనర్ మడికొండ ఆనంద్**



అక్షర దర్బార్, పరకాల : పరకాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలని పరకాల డెవల ప్మెంట్ కమిటీ కన్వీనర్ మడికొండ ఆనంద్ ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ 2004 నుండి 2025 మార్చి వరకు పరకాల ప్రభుత్వా సుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయలేదని ఫలితంగా ప్రభుత్వాసుపత్రిలో జవాబుదారితనం కొరవడిందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో వైద్యుడు సరిగా పనిచేయడం లేదని ఆరోపించారు. పరకాల ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఆస్పత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.



## గృహ ప్రవేశానికి హాజరైన సోద రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ 7వ వార్డు మాజీ కౌన్సిలర్ నల్లెల జ్యోతి-అనిల్ కుమార్ నూతన గృహప్రవేశంతో పాటు కుమారులకు పంచ కట్టు కార్యక్ర మానికి పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ వాల్మీకి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ రాజేశ్వర్ రావు, సమన్వయ కమిటీ సభ్యుడు బండి సదానందం గౌడ్, పసుల రమేష్, ఏకు రాజు, బండారి దేవేందర్, తోట రవన్న, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## మాదిగలకు మంత్రి పదవులివ్వాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాదిగ**

అక్షర దర్బార్, పరకాల : త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పెండెల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ. మండల అధ్యక్షుడు చిలువేరు ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులు కొమ్ముల చిరంజీవి, చిలువేరు నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి హనుమ కొండ విజయ్ కుమార్ మాదిగ, కామరెడ్డిపల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల రాజశేఖర్ మాదిగ, నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల కృష్ణ మాదిగ, పోచారం గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మటి సురేంద్ర మాదిగ, మల్లక్కపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మంగళపల్లి రాజు మాదిగ, వెంకటా పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు భాను మాదిగ, మాదిగ యువసేన మండల కన్వీనర్ పాల్గొన్నారు.



రిలే దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## ప్రజావాణిలో ఫిర్యాదులను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యా దుదారుల నుండి అదనపు కలెక్టర్ స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించా లని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అధికారులు తదిత రులు పాల్గొన్నారు.



## పేదల విద్యకు ప్రభుత్వం పెద్దపీట

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే దొంతికి కృతజ్ఞతలు తెలిపిన వేముల సాంబయ్య గౌడ్

అక్షర దర్బార్, నర్సంపేట : నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు నర్సంపేట మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పేదల విద్యకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సం దర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించేందుకే నియోజకవర్గా నికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసిందని అన్నారు. అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డితోనే నర్సంపేట నియోజవర్గ అభివృద్ధి సాధ్యమని అన్నారు.



ఎమ్మెల్యే దొంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సాంబయ్య గౌడ్



## ఘనంగా నాగుర్ల జన్మదిన వేడుకలు..

**శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీష్ రావు**

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలవడంతో వారు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పరకాల నియోజకవర్గంలో పరకాల నడికూడ, సంగెం ,గీసుకొండ మండలాల్లో నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను నాగుర్ల అభిమా నులు, బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.



# నగదు బదిలీ కేంద్రాలుగా రేషన్ దుకాణాలు

- కిలో బియ్యానికి రూ.10 అందజేస్తున్న దళారులు
- పక్కదారి పడుతున్న పీడీఎస్ బియ్యం
- ప్రతీనెల కోటా డ్రా కోసం బయోమెట్రిక్
- పట్టించుకోని అధికారులు
- యథేచ్ఛగా అక్రమ వ్యాపారం



అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మండలంలోని పలు రేషన్ దుకాణాలు నగదు బదిలీ కేంద్రాలుగా మారుతున్నాయి.నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు ఉచితంగా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడుతోంది.గతంలో కొందరు రేషన్ బియ్యాన్ని దళారులకు విక్రయించి నగదు తీసుకోగా... ప్రస్తుతం పంథా మారింది.రేషన్ దుకాణాల వద్దనే బియ్యం దందా బాహాటంగా సాగుతోంది అనడంలో అతిశయోక్తి లేదు.కొన్ని చోట్ల రేషన్ డీలర్లే దళారుల అవతారమెత్తి బియ్యం పంపిణీని నగదు బదిలీ పథకం క్రింద దర్జాగా మారుస్తున్నారు.బియ్యం కోటాకు బదులుగా కిలో బియ్యం డిమాండ్ ను బట్టి రూ. 10 నుంచి రూ. 15 వరకు లెక్కగట్టి మరీ కార్డుదారులకు నగదు ఇస్తున్నారంటే దందా ఎంత పెద్ద మొత్తంలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.కరోనా కాలం నుంచి ఆహార భద్రత కార్డుదారులకు ఉచిత బియ్యం పంపిణీ పథకం కొనసాగింది.అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రుపాయికే కిలో బియ్యానికి అందజేస్తుంది.ఈ బియ్యం తినలేని పలు కుటుంబాలు కేవలం తమ రేషన్ కార్డు కాపాడుకునేందుకు నెలవారీగా బియ్యం కోటా తీసుకొని దళారులకు విక్రయిస్తున్నారు. తాజాగా రేషన్ డీలర్లే ఆ బియ్యం కొనుగోలుకు తెరలేపుతుండడం మండలంలో చర్చనీయాంశంగా మారింది...

### - మండల వ్యాప్తంగా రేషన్ కార్డులు ఇలా..


మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 35 రేషన్ దుకాణాల ద్వారా ప్రతీ నెల పేదలకు ఉచిత బియ్యం,రేషన్ బియ్యం పంపిణీ జరుగుతోంది.మండలంలో మొత్తం 7618 రేషన్ కార్డులున్నాయి.ప్రతీనెల సుమారు 416. 133 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని నిరుపేద ప్రజలకు పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్నారు.

### - బయో మెట్రిక్ ద్వారా..

రేషన్ కార్డుదారులు నేరుగా వెళ్లి బయోమెట్రిక్ ద్వారా వేలి ముద్ర వేసి నగదు తీసుకోవడం పలు ప్రాంతాల్లో పరిపాటిగా మారింది.దీంతో బియ్యం రేషన్ దుకాణాల నుంచే నేరుగా బ్లాక్ మార్కెట్‌కు చేరుతోంది.బియ్యం పక్కదారి పట్టకుండా సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం ఈ పాస్ అమలు చేస్తోంది.లబ్ధిదారుల బయో మెట్రిక్,ఐరిస్,ఓటీపీ తప్పనిసరిగా మారింది. దీంతో డీలర్లు ఈ పాస్‌పై కార్డుదారుల బయోమెట్రిక్ తీసుకొని నగదు చెల్లిస్తున్నారు.ఫలితంగా బియ్యం పక్కదారి పట్టిస్తున్న వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు.మండలంలో పలు రకాల రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం రుపాయికే కిలో బియ్యం సరఫరా చేస్తోంది.రేషన్ కార్డు బహుళ ప్రయోజకారి కావడంతో నిరుపేదలతో పాటు ఆదాయ వర్గాలు కూడా కార్డులు పొందుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.వారికి రేషన్ బియ్యం అవస రం లేకపోయినా కార్డు రద్దు కాకుండా ఉండడం కోసం అప్పుడప్పుడు బియ్యం కోటా తీసుకుంటున్నారు. ఇంటి అ వసరాల కోసం కొంత బియ్యం తీసుకొని మిగితా బియ్యం విక్రయిస్తున్నారు. రేషన్ దుకాణాల్లో పేదలకు బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలను వెచ్చిస్తుంది.లబ్ధిదారులు మాత్రం తమ కోటా బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయిస్తున్నారు.ఉచిత బియ్యం పక్కదారి వ్యవహారంలో దళారులు లాభాలను ఆర్జిస్తున్నారు.

### పట్టుబడుతున్నా.. ఆగని వ్యాపారం..

మండలంలోని పలు చోట్ల ఒక వైపు రేషన్ బియ్యం తరలింపు పట్టుబడుతున్నప్పటికీ,మరో వైపు అక్రమ వ్యాపారం ఆగడం లేదు.గ్రామాల్లోని కొందరు కిరాణ దుకాణ దారులు,రేషన్ వ్యాపారులు నియమించిన కమి షన్ ఏజెంట్లు వినియోగదారుల నుంచి రూ. 10 నుంచి రూ. 15లకు కిలో బియ్యం చొప్పున కొనుగోలు చే స్తున్నారు.కిలోల చొప్పున కొనుగోలు చేసి క్వింటాళ్లలో జ మచేస్తున్నారు. బియ్యం వ్యాపారుల నుంచి రూ. 2 నుంచి రూ. 5 వరకు కమీసన్ తీసుకొని బియ్యం అప్పగిస్తున్నా రు. అక్రమ బియ్యం వ్యాపారులు టన్నుల కొద్ది బియ్యం ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు మిల్లర్లకు రూ. 20 చొప్పున విక్రయిస్తున్నారు. ఓ అంచనా ప్రకారం ప్రతీ రోజు మండలం నుంచి ఇతర ప్రాంతాలకు రూ. కోటి విలువ చేసే బియ్యం తరలి వెళ్తు న్నట్లు సమాచారం.మండలంలో ఇటీవలే కొన్ని రైస్ మి ల్లులలో వరస దాడుల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆ యా సందర్భాల్లో వెలుగు చూస్తోంది.కానీ అధికారులు మామూలుగానే వ్యవహిరిస్తున్నారన్న ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. మరి నగదు బదిలీ పథకాన్ని అధికారులు అరికాడతారా లేదా వేచి చూడాల్సిందే మరి..



# ప్రణయ్ హంతకుడికి ఉరి శిక్ష

- మిగిలిన నిందితులకు జీవిత ఖైదు
- నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

అక్షరదర్బార్, నల్గొండ: తెలంగాణలో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును ఇవాళ నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ 2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయస్థానానికి తెలిపారు. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు (ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే.

### ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ..

ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సుమారు 5 సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది.

# వట్టివాగులోకి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

### - ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న



అక్షర దర్బార్, కేసముద్రం : వట్టివాగులోకి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ దామోదర్ కు రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి పంటలను కాపాడాలని కోరారు. వెంటనే ఎస్సారెస్పీ జలాలను వట్టి వాగులోకి విడుదల చేయాలన్నారు. జలాలు విడుదల చేసే వరకు రైతులతో కలిసి ఉద్యమాలను తీవ్రరూపం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య, అంకిరెడ్డి వీరయ్య, కంకల దేవేందర్, నగరబోయిన కోటయ్య, ఎండీ కాసిం, ఉపేందర్, మండల సురేందర్, వనం సాయి తదితరులు పాల్గొన్నారు.




# మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

### విద్యుత్ డీఈ సౌమ్య నాయక్

అక్షర దర్బార్,శాయంపేట : పంట పొలాల్లో మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని రైతులకు డీఈ సౌమ్య నాయక్ సూచించారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ప్రగతి సింగారంలో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీఈ సౌమ్య నాయక్ మాట్లాడుతూ కెపాసిటర్ల వల్ల కలిగే లాభాలు, ప్రమాదాల నివారణ చర్యలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏడీఈ దేవేందర్ నాయక్, ఏ ఈ చందులాల్, సబ్ ఇంజనీర్ చొక్కా రావు, రైతులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్

# పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్,శాయంపేట : పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, తామంతా కట్టుబడి ఉన్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని గట్లకానిపర్తిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చక్రపాణి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, మారపల్లి కట్టయ్య, కొమ్ముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915